

# మనం
## రంగారెడ్డి
వికారాబాద్ - మేడ్చల్

శనివారం | 25 | నవంబర్ | 2023 | పేజీలు : 4


# మహేశ్వరంలో.. అందెలకే పట్టం..!

## ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీరాములు యాదవ్

### సర్కారు వైఫల్యాలే అస్త్రంగా ప్రజల్లోకి

### ప్రజల్లో వస్తున్న ఆదరణ

### మహేశ్వరంపై స్పెషన్ ఫోకస్

### విజయంపై అందెల శ్రీరాములు ధీమా

**మహేశ్వరం బ్యూరో, నవంబర్ 24 (మనం న్యూస్) :**

మహేశ్వరం అసెంబ్లీ నియోజక వర్గంలో ముక్కోణపు పోటీ నెలకొన్నది. ఇక్కడి నుండి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఈ సీటుపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. బీజేపీ నుంచి అందెల శ్రీరాములు యాదవ్ బరిలో నిలిచారు. బీఆర్ఎస్ నుంచి మంత్రి సబితా ఇంద్రారెడ్డి బరిలో నిలువగా, కాంగ్రెస్ పార్టీ నుంచి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పోటీ చేస్తున్నారు. ముందునుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న మహేశ్వరంలో ఈ సారి బీజేపీ జెండాను ఎగురవేయాలన్న సంకల్పంతో అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో సీనియర్ నేతలను కలుపుకుంటు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సారి మహేశ్వరం ప్రజలు బీజేపీని ఆదరించి తమకే పట్టం కడతారన్న ధీమాలో అందెల శ్రీరాములు యాదవ్ ముందుకు సాగుతున్నారు.



#### కాంగ్రెస్ కోటకు బీటలు

నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఇబ్రహీంపట్నం, మలక్పేట్ నియోజకవర్గాల నుంచి విడిపోయి 2009లో మహేశ్వరం అసెంబ్లీ సెగ్మెంట్ ఏర్పాడింది. – మిగతా 2లో..

## ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



2

# మజ్లిస్ కోటలో.. హస్తం హవా..!

## దూసుకుపోతున్న షేక్ అక్బర్

### జోరుగా ఎన్నికల ప్రచారం

### అన్ని వర్గాల మద్దతుతో ముందుకు..

### అక్బర్ వెంటే మైనార్టీలు..

### మలక్‌పేట్‌లో పత్తా లేని పతంగి

**మలక్‌పేట్, నవంబర్ 24 (మనం న్యూస్) :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. అయితే హైదరాబాద్ నగరంలో మజ్లీస కంచుకోట అయిన మలక్పేట్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు హస్తం పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మలక్పేట్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస అభ్యర్థులు పోటీలో ఉన్నా.. ప్రధానంగా ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల మధ్యే నువ్వా.. నేనా..? అన్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీలు పోటీలో ఉన్నా నామమాత్రంగానే వాటి ప్రభావం ఉంటుందని, ఓ వర్గం ఓట్లు చీలితే తమ గెలుపు ఖాయమనే ధీమాలో ఎంఐఎం పార్టీ ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా మైనార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ను బరిలో దింపడంతో మజ్లీస్ పార్టీ అంచనాలు తలకిందులయ్యాయి. సాధారణంగా కాంగ్రెస్ పార్టీకి ఉండే ఓటు బ్యాంకుతో పాటు మైనార్టీల, బహుజనులు, దళితుల ఓట్లను తనవైపుకు తప్పుకోవడం అక్బర్కు కలిసి వచ్చే అవకాశం.



#### ప్రత్యేకత చాటుకుంటున్న షేక్ అక్బర్

మలక్పేట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించడం, కాంగ్రెస్ 6 గ్యారంటీలను, మైనార్టీ, బీసీ డిక్లరేషన్లను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు షేక్ అక్బర్ సోషల్ మీడియా ప్లాట్ ఫాంలను, మీడియా, ప్రచార సాధనాలను వినియోగించుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మలక్పేట్లో ఏళ్ల తరబడి ప్రాతినిధ్యం వహిస్తున్న మజ్లీస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్కు అడుగడుగునా నీరాజనం పడుతున్నారు. రాబోయే ఎన్నికలలో అక్బర్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక షేక్ అక్బర్ కూడా తనదైన శైలిలో గతంలో ఎన్నిసార్లు మజ్లీస్ పార్టీని గెలిపించినా ఎటు వంటి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో పూర్తి విఫలమైందని ప్రచారంలో ప్రజలకు వివరించడంలో సఫలమవుతున్నారు. మజ్లీస్ కోటలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్న ధీమాతో అక్బర్ – మిగతా 4లో..

## ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నవంబర్ 24 (మనం న్యూస్) :** ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సమావేశం శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి ప్రధాన కార్యదర్శి బాలకిషన్ నాయక్, పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేష్, బాబు యాదవ్, బాల రాజు యాదవ్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మద్దతు కోరడం జరిగింది అందుకుగాను లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి బండారి లక్ష్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి గారినీ, లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించడం జరిగింది. లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మద్దతు పట్ల బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ నవంబర్ 30 వ తారీఖున ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని మన గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ లారీ అసోసియేషన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సభకు వేలాదిగా తరలి రండి

- బడంగ్ పేట కార్పొరేషన్ ఓబీసి మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేష్ యాదవ్

**బాలాపూర్, నవంబర్ 24 (మనం న్యూస్) :** తెలంగాణ ఎన్నిక దృశ్య మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు బీజేపీ నేత భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు సాయంత్రం 4 గంటలకు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు, బీజేపీ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని బడంగ్ పేట కార్పొరేషన్ ఓబీసి మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేష్ యాదవ్, మైనారిటీ మోర్చా నాయకుడు మహమ్మద్ నయీమ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు గుడ్జానీ గణేష్ గౌడ్ కోరారు.



# మహేశ్వరంలో.. అందెలకే పట్టం..!





(మొదటిపేజీ తరువాయి)

కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, సరూర్నగర్ మండలాలతో పాటు ఆర్.కే పురం, సరూర్నగర్ డివిజన్లతో నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. పునర్వ్యభజన తరువాత ఈ సెగ్మెంట్లో రెండు సార్లు ఎన్నికలు జరిగాయి. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. అప్పట్లో పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి గెలిచి వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాబినెట్లో హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో టీడీపీ తరుపున తీగల కృష్ణారెడ్డి విజయం సాధించారు. అనంతరం ఆయన కారు పార్టీలో చేరారు. 2018లో కూడా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ కూడా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం ఆమె కూడా కారెక్కాకి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మూడు ఎన్నికలల్లోనూ రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఓ సారి టీడీపీని ప్రజలు ఆదరించారు. దీంతో ఈ సారి ఎలాగైనా మహేశ్వరంలో కాషాయ జెండా ఎగురవేసేందుకు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక వ్యూహాలతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రంగా..

బీజేపీ నుంచి బరిలో నిలిచిన అందెల శ్రీరాములు యాదవ్ తెలంగాణ సర్కారుపై ఉన్నవ్యతిరేకతను అస్త్రంగా చేసుకొని ప్రజల్లోకి వెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. దీంతో పాటు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అసమర్థతతో నియోజకవర్గం వెనుకబడిందని ఆరోపిస్తున్నారు. ఈ అంశాలను ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలకు తెలియజేస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చి అభివృద్ధి చేస్తామంటున్నారు. తనను గెలిపిస్తే మహేశ్వరం నియోజకవర్గం రూపురేఖలను మార్చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. గెలిచిన వెంటనే బీజేపీ మేనిఫెస్టోను అమలు చేస్తామని చెబుతున్నారు.

### ప్రజల నుంచి అనూహ్య స్పందన

మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో అందెల శ్రీరాములు యాదవ్కు మంచి ఆదరణ లభిస్తుంది. ఇతర పార్టీల నేతలు నాన్లోకల్ అభ్యర్థులు కావడంతో నియోజకవర్గ ప్రజలు అందెల వైపే మొగ్గు చూపుతున్నారు. అదే విధంగా బీసీ సామాజిక వర్గం కావడం, నాదర్గుల్ వ్యాస్తవ్యుడు కావడంతో అందెల శ్రీరాములు యాదవ్కు ప్రజల నుంచి అన్యూహ్య స్పందన లభిస్తుంది. ప్రచారం సందర్భంగా నియోజకవర్గం ప్రజలు అడుగడుగునా మంగళ నీరాజనాలు పడుతున్నారు. మహేశ్వరంలో సరూర్నగర్, ఆర్.కే పురం డివిజన్లలో ఇప్పటికే ప్రజలు ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లకు పట్టంకట్టారు. ప్రస్తుతం మహేశ్వరం అసెంబ్లీ సెగ్మెంట్లో ఈ రెండు డివిజన్లలోనే అత్యధిక ఓటర్లు ఉన్నారు. ఇవే ఇప్పుడు అత్యంత కీలకం కానున్నాయి. దీంతో అందెల శ్రీరాములు గెలుపు ఖాయమనే ప్రచారం జోరందుకుంది.

### సబితా ఇంద్రారెడ్డి ఓటమి ఖాయం : అందెల

తెలంగాణలో బీఆర్ఎస్ను ఓడించేందుకు ప్రజలు డిసైడ్ అయ్యారని బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాన్లోకల్ కావడంతో ఆయన ఇక్కడి ప్రజా సమస్యలపై ఎటువంటి అవగాహన లేదని చెప్పారు. సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్లో చేరడంతో.. మళ్లీ కాంగ్రెస్ను గెలిపిస్తే పార్టీ మారుతారనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్లను ఓడించి బీజేపీకి పట్టకట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈసారి ఎలాగైనా మహేశ్వరంలో కాషా యం జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు కమలం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఓటర్తో ఆశీర్వాదం తీసుకుంటున్న మలక్ పేట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మలక్పేట్ గెలుపు ఖాయం అంటున్న కార్యకర్తలు

– మలక్పేట్, నవంబర్ 24 (మనం న్యూస్)



# ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుంది

- ఓల్డ్ మలక్‌పేట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ పాదయాత్ర



**మలక్‌పేట్, నవంబర్ 24 (మనం న్యూస్)** ఎంఐ ఎం పార్టీ కి ఓటమి భయం పట్టుకుందని, దాంతోనే పోలీసులను అడ్డం పెట్టి గెలివాలనే కుట్ర చేస్తున్న రని మలక్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. శుక్రవారం ఓల్ మలక్ పేట్ డివిజన్ లోని శంకర్ నగర్, రానిబాగ్, రేస్ కోర్స్ రోడ్డు, దోబీగల్లీ, పక్కిర్ గల్లీ, విజయ్ నగర్, చీమెనేనే బడా, ఓల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ లో కొత్త రోడ్లు కూడా వేయలేని పరిస్థితులలో ఎంఐఎం ఎమ్ ఎల్ ఏ వున్నారన ఎంఐఎం పార్టీకి పేదల ఓట్లు కావాలి కాని వాళ్ళ అభివృద్ధి మాత్రం వద్దని అనుకుంటూ తమను



పట్టించుకోవడం లేదని ప్రజలు అక్బర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదుకోవడానికి స్కూల్ లేదు, వర్ష కాలంలో ఎప్పుడు వర్షం నీరు ఇళ్ల లోకి వస్తుందోనని ప్రజలు ఆందోళన లో వున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూ సి ఎంఐఎం ఎమ్మెల్యే తట్టుకోలేక తమ ప్రచారానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టిం చినా మలక్ పేట్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ షెకిల్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీను, జాఫర్, రాధిక తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం అక్కబార్బాగ్ లోని మ జీద్ లో ప్రార్ధనలు చేశారు.



### అక్బర్‌బాగ్‌లో ఉద్రిక్తత

ఎమ్ఐఎమ్ కార్యకర్తలుగా వారికి తొత్తులుగా పోలీసులు మారిపోయారని కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. శుక్రవారం అక్బర్బాగ్ లో మజీద్ కు ప్రార్ధనలు ముగించుకొని బయటకు వచ్చామని రోడ్డు పై ఉండగా ప్రార్థనల నుంచి బయటకు వస్తున్న వారిని పలకరిస్తున్నామన్నారు. ఇంతలో చాధర్ ఘాట్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ రెడ్డి తన బృందం తో వచ్చి తమ పై దురుసుగా మాట్లాడరని ఆరోపించారు. మజీద్ లో ఇమామ్ ఎంఐఎం ప్రచారం చేయగా, రోడ్డు పై మేము ఉన్న చోట నే ఎం ఐ ఎం ప్రచారం జరుపుతుందని, వాళ్లను నిలువరించాల్సిన పోలీసులు ఎంఐఎం ప్రచారం చేసే వాళ్ళ ను ప్రోత్సహస్తూ మా పై దుర్వ

## కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకి నియోజకవర్గ అభివృద్ధి అక్కర్లేదు అధికారం మాత్రమే కావాలి

- మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా మరొక్కసారి కారు గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించండి
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితమ్మకు జనం నిరాజనం



**మహేశ్వరం నవంబర్ 24 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం నేదు నూరు, మన్నెగూడ, దాసర్లపల్లి తండా, దాసర్లపల్లి, సాయిరెడ్డి గూడా గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి మంత్రి సబితమ్మకు ఘన స్వాగతం పలికారు. ఇప్పుడే అభివృద్ధి చెందుతున్న మహే శ్వరం ప్రతిపక్ష పార్టీలు నమ్మి ఓటు వేస్తే ఆగమైపోతాం కాబట్టి ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి అభివృద్ధికి పట్టం కట్టండి కారు గుర్తుకు ఓటెయ్యండి అని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటేద్దాం మహేశ్వరం నియోజకవర్గం బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దతుగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, నవంబర్ 24(మనం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్, రాజీవ్ గాంధీ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా, కొలన్ రాజ శేఖర్ రెడ్డితో కలిసి కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర చేశారు. సాయి నగర్ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక ప్రతి సమస్యను తీర్చడానికి కృషి చేస్తాన్నారు. కాంగ్రెస్ అధికాంలోకి వస్తే అమలు పరిచే 6 గ్యారెంటీ పథకాలు గురించి కాలనీలోని ప్రతిఒక్కరికీ వివరించారు. కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, కుమార్ యాదవ్ ,ప్రేమ్ కుమార్, నరసింహ యాదవ్ ,నరసింహా రెడ్డి ప్రవీణ్ ,బక్క రఘు, శంకర్ , రాజు మరియు కె.ఎస్.ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లోని కబ్జా స్థలాలను పేదలకు పంచిపెడతా

**కుత్బుల్లాపూర్,నవంబర్ 24 (మనం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,స్నేహితులు కబ్జా చేసిన స్థలాలని స్వాధీన పరుచుకొని పేదలకు పంచి పెడతానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోన శ్రీశైలం గౌడ్ జగదిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్, ముగ్ధుమ్ నగర్, పొలాలబస్తీ, రింగ్ బస్తీ, శ్రీనివాస్ నగర్, భగత్ సింగ్ మార్గ్, సీసల బస్తీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన కబ్జా స్థలాలను స్వాధీన పరుచుకొని, ఆ స్థలాలను పేదలకు పంచుతానని అన్నారు. కుత్బుల్లాపూర్‌లో టిఆర్ఎస్ స్నేహితుల కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తనను గెలిపిస్తే వాళ్ళ సంగతి తేలుస్తానని ఆయన హెచ్చరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో మూడు కోట్ల ఇల్లు కట్టించిందని తెలంగాణకు 2 లక్షల 40 వేల ఇల్లు మంజూరు చేసిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా పేదలకు పంచకుండా ఆ నిధులను కాళేశ్వరంకు దారి మళ్లించిందని అన్నారు.పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. జగద్గిరిగుట్టకు బస్ డిపో తో పాటు జూనియర్ కాలేజ్ బస్తీ దావఖానలను తీసుకొస్తానని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పన కృషి చేస్తానని బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు



ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె శేఖర్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, నాయకులు మేకల సురేష్ రెడ్డి, అర్కల సుధా, మహేందర్, నరేష్ గౌడ్, వసుంధర, గండి రాజు యాదవ్, సిద్ధిరాంరెడ్డి, మధు, అరుణారెడ్డి, అరుణ్, శ్రవణ్, రాజమణి, గీత, పరశురామ్, ముప్పిడి రవి, స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితులున్నారు.

# మజ్లిస్ కోటలో.. హస్తం హవా..!

(మొదటిపేజీ తరువాయి)

దూసుకుపోతున్నారు.

## అక్బర్ వెంటే మైనార్టీలు

మలక్పేట్ నియోజకవర్గంలో 60 శాతం పైగా ముస్లీం మైనార్టీ ఓటు బ్యాంకు ఉంది. గతంలో ఈ ఓట్లన్ని గంపగుత్తగా ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాలా ఖాతాలో పడేవి. కాని ప్రస్తుత పరిస్థితిలో చాలా మార్పు కనిపిస్తుంది. మైనార్టీలు కాంగ్రెస్ వైపే ఉన్నట్లు స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయి. దీంతో మైనార్టీలు, బహుజనులు, దళితుల ఓట్లను తనవైపు తిప్పుకోవడం అక్బర్కు కలిసి వచ్చే అవకాశం. అత్యధికంగా ఉన్న డివిజన్లలో మైనార్టీ ఓటర్లను ఆకట్టుకోవడంలో షేక్ అక్బర్ సఫలం అయ్యిరు. కాంగ్రెస్ పార్టీ రూ. 4 వేల కోట్లతో ప్రకటించిన మైనారిటీ డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో కాంగ్రెస్ వైపు మైనార్టీలు టర్న్ అయ్యారని చెప్పవచ్చు.

## అక్బర్ స్పీడును తట్టుకోలేకపోతున్న మజ్లీస్

మలక్పేట్లో చాపకింద నీరులా షేక్ అక్బర్ విస్తరిస్తుండడంతో మజ్లీస్ అభ్యర్థికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. సొంత పార్టీ నాయకులు, కార్పొరేటర్లు కూడా అంతర్గతంగా సహకరించడం లేదన్న చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అస్తవ్యస్త డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఉపాది అవకాశాలు తదితర సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. పతంగి పార్టీ సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. అయిత తమ గెలుపుపై ఇంతకాలం ధీమాగా ఉన్న మజ్లీస్ నేతలు ప్రచారంలో వెనుకబడిపోయారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండం.. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతుండడంతో అక్బర్ ప్రచార స్పీడును మజ్లీస్ అభ్యర్థి తట్టుకోలేపోతున్నారనే చర్చ ఊపందుకుంది. దీంతో మజ్లీస్ కోటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జయంతిలో పాల్గొన్న లక్ష్మారెడ్డి

- అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ నవంబర్ 24 (మనం న్యూస్):** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 415వ జయంతి మహోత్సవం సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో గల స్వామీ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొ న్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరి పోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 41 5వ జయంతి మహోత్సవం సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాల నీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో గల స్వామీ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతల పాటి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లురీ అంజ య్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, ఛైర్మన్ ఆర్. లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి సమన్ని మురళి చారి, కోశాధికారి శ్యాంసుందర్, సలహాదారు ఎస్. సత్యనారాయణ, వెంకటాద్రి, యు. మల్లికార్జున చారి, బాలయ్య చారి, విష్ణు చారి, పాండు చారి, జ్ఞానేశ్వర్రావు సంఘ సభ్యులు బ్రహ్మంగారి భక్తులు మరియు స్థానిక నాయకులు యాది రెడ్డి, నవీన్ గౌడ్, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ హామీలు నీటిమీద రాతలే

- అభివృద్ధి పనులను శిలాఫలకాలకే పరిమితం చేసిన సబిత
- బడంగ్ పేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏమైంది.?
- దళితబంధు, భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వరా.?
- బడంగ్ పేట- శ్రీనిలయం వరకు బైక్ ర్యాలీలో
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు







**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 24 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ లో ఉద్యోగ నగర్ కామన్ నుంచి బడంగ్ పేట కాలనీలు, గాంధీనగర్, శ్రీనిలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. ఈ సంద ర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను శిలాఫలకాలకే మంత్రి సబితమ్మ పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్కు రూ.50కోట్ల ఇస్తామని తుమ్మలూర్ లో హరితోత్సవం సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ ఎక్కడ, ఎప్పుడు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటి పన్నులు, నల్లాబిల్లులు సగం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. దళితుల భూముల్లో భవనాలు నిర్మించి ఇంద్రారెడ్డి పేరు పెట్టారు కానీ దళితులకు మాత్రం న్యాయం చేయలేదని దుయ్యబట్టారు అందెల శ్రీరాములు. దళితబంధు, బీసీబంధు ఎంతమందికి ఇచ్చారో మంత్రి సబిత శ్వేతపత్రం విడుదల చేయలన్నారు. కనీసం రోడ్డు విస్తరణ ఎంత చేస్తారో చెప్పలేని దమ్ములేని మంత్రి సబితమ్మ అన్నారు అందెల శ్రీరాములు యాదవ్. ఈ సందర్భంగా బడంగ్ పేట బీజేపీ, బీజేవైఎం నాయకులు గజమాలతో సత్కరించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు అనితాప్రభాకర్, రమాదేవి శ్రీనివాస్, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడికుడి యాదగిరి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీనివాస్, భాస్కర్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ గెలుపునకు సంపూర్ణ మద్దతు తెలిపిన ప్యారడైజ్ ఫైవ్ ఎలమెంట్స్ అపార్ట్మెంట్స్ సభ్యులు



**ఉప్పల్ నవంబర్ 24 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె ప్యారడైజ్ ఫైవ్ ఎలమెంట్స్ అపార్ట్మెంట్స్ కాప్రా వారు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో పల్లె ప్యారడైజ్ ఫైవ్ ఎలమెంట్స్ అపార్ట్మెంట్స్ కాప్రా వారు ఉప్పల్ బీఆర్ ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ఎన్నో నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి సామాన్యుడికి సంక్షేమ పథకాలు చేరేలా పరిపాలన చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఎనలేని ప్రజాదరణ కూడగట్టుకున్న కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ గెలుపుకు తమ సంపూర్ణ కృషీ మద్దతు ఉంటుందని తెలిపా రు. తమకు ఏ అవసరం వచ్చినా పిలు పుమేరలో అందుబాటులో ఉండే నాయకుడు, బిఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజ కవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపి ంచి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మా నం చేశారు. ఈ కార్య క్రమంలో డివి జన్ అధ్యక్షులు కాసం మహి పా ల్ రెడ్డి, మల్లేష్, శ్రీధర్ రెడ్డి, రా జు, గోపాల్ రెడ్డి, రంగా రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రభ కుమార్, ధన్ సాగర్ రెడ్డి, శ్రీనివాస్, తదిత రులు పాల్గొన్నారు.

